


# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం । 13 । మార్చి । 2023 । పేజీలు : 8


# నెరవేరని నిరుద్యోగుల ఆశలు



- నోటిఫికేషన్లు అనేకం.. ఉద్యోగాలు శూన్యం
- మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రం అప్పుల పాలు
- అమలు కాని నిరుద్యోగ భృతి
- అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు
- తెలంగాణ ఆడబిడ్డల ఉసురు తగులుతుంది
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సత్తుపల్లి ఆత్మీయ సమ్మేళనానికి భారీ జనం
- మట్టా దయానంద్, పిడమర్తి రవి దూరం

**సత్తుపల్లి, మార్చి 12(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఏ ఆశలు ఆశయాలు అనుగుణంగా ఏర్పాటు చేసుకున్నామో వాటిని నెరవేర్చటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మార్ గార్డెన్ ఎదురుగా ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి ప్రసంగించారు. తొలుత మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా రైతు బిడ్డ శీనన్న ఇబ్బంది పెట్టాలని చూస్తే, దేవుడు వారిని ఇబ్బందులు పాలు చేస్తాడని, పైనుండి దేవుడు అన్ని గమనిస్తున్నాడని, నేడు రేపు కవితమ్మ అరెస్టు కావడం తప్పదని ఈ సందర్భంగా ఆయన అన్నారు, అనంతరం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక నోటిఫికేషన్లు వచ్చాయి కానీ ఉద్యోగులు మాత్రం ఎవ్వరికి రాలేదన్నారు. నియోజకవర్గానికి 100 కోట్లు ప్రకటిస్తున్నట్లు మీడియా ముందుకు వచ్చి ప్రకటించడం తప్ప ఆచరణలో మాత్రం శూన్యం అన్నారు. ఇది గత హుజురాబాద్ ఎన్నికల్లో రుజువైందన్నారు, ముఖ్యమంత్రి కేసీఆర్ తరసు మాట్లాడే మాటల్లో ఒకటి ఈ సందర్భానికి గుర్తు చేస్తున్న పొట్టోడి నెత్తి పొడుగోడు కొడితే పొడుగోడు నెత్తి పోచమ్మ కొట్టినట్లు, తెలంగాణ రాష్ట్ర పరిస్థితి నెలకొందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాలను ప్రజలను మోసం చేస్తూ, మీడియా ముందుకు వచ్చి నియోజకవర్గానికి వందల వేల కోట్లు ప్రకటిస్తూ, ఆచరణ మాత్రం శూన్యంగా కనబడుతుంది అన్నారు, అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని, అది ఎవడబ్బ సొత్తు కాదని, మహామహులే రాజకీయాల్లో వాటమిపాలయ్యారని ఈ సందర్భంగా గుర్తు చేశారు, 2018లో ప్రకటించిన నిరుద్యోగ భృతి ఇంతవరకు ఇప్పించలేకపోయారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్లో ఉన్న రాష్ట్రాన్ని ఐదువేల కోట్ల అప్పులు పాలు చేశారని, దళితుల 2లో...




# ఇల్లందును రెవిన్యూ డివిజన్‌గా, కొమరారం, బోడులను మండలాలుగా ప్రకటించాలి

- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పాదయాత్ర
- సంఘీభావం తెలిపిన సిపిఎం తెలుగుదేశం, జెడ్పీ చైర్మన్

వివరాలు 8లో..

# నేను రాజకీయాల్లోనే ఉన్నాను...

6లో

- నా దృష్టిలో ప్రజా సేవే రాజకీయం
- మనమందరమూ ఈ లోకంలో టూరిస్టులమే
- కొత్తగూడెం మహిళా శక్తి – మహిళా సాధకారత అవార్డుల ప్రదానం
- బాహ్య సౌందర్యంతో పాటు అంతః సౌందర్యం ముఖ్యం
- రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు



# ఎమ్మెల్యే మెచ్చాను సన్మానించిన ఎంపీపీ

**అశ్వారావుపేట రూరల్, మార్చి 12 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చానాగేశ్వర రావు ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి మరియు బీఆర్ఎస్ మండల నాయకులు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అశ్వారావుపేట కు సెంట్రల్ లైటింగ్ అనేది ఒక చిరకాల కోరిక అనీ, పట్టువిడని విక్రమార్కుడు గా హైదరాబాద్ లో ఉండి సీఎం కేసీఆర్ తో మాట్లాడి అశ్వారావుపేట కు సెంట్రల్ లైటింగ్ కొరకు 23 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన జవో నూ విడుదల చేపించినందుకు మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అశ్వారావుపేట చరిత్రలో మీ పేరు నిలిచి పోతుందని, రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో మిమ్మలిని గెలిపించి ఇంకా ఉన్నత స్థానంలో చూస్తామని తెలియజేస్తూ శాలువా కప్పి ఘనంగా సన్మానించిన అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి. శ్రీరామమూర్తి,అలాగే వినాయక పురం ముత్యాలమ్మ తల్లి గుడి నూతన కమిటి సభ్యులు చైర్మన్ మర్యాదా పూర్వకంగా కలిసి సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే నూతన కమిటి సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు వినాయక పురం ఎంపిటిసి మారుతి లలిత,ఘట పార్టి మండల ఉపాధ్యక్షులు బండారు. శ్రీనివాస రావు, టెలికాం అడ్వైజర్ బిర్రం వేంకటేశ్వర రావు, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి.సత్యనారాయణమండల నాయకులు తాడేపల్లి రవి,యూ.ఎస్. ప్రకాష్,కాసాని.చంద్ర మోహన్, నార్లపాటీ.రాములు, కలపాల.శ్రీనివాస రావు, చిప్పనిపల్లి.శ్రీను,గంధం వేంకటేశ్వర రావు, దేరంగుల.శ్రీను,మీడియా మిత్రులు నాగబాబు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సుబ్బారావు,



అభిమానులు,కార్యకర్తలు,నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థానం ఈఓ, ప్రసాద్ పంతులు,యువజన విభాగం అధ్యక్షులు మోటూరీ.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 2 కోట్ల 40 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన వైరా ఎమ్మెల్యే

**కొత్తగూడెం/జూలూరుపాడు, మార్చి 12 (మనం ప్రతినిధి) :** జూలూరుపాడు మండలం కొత్తూరు గ్రామపంచాయతీ నందు జంక్షన్ నుండి రాజారావుపేట వెళ్లే సీసీ రహదారిని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ కృషితో 1.40 కోట్లు వ్యయంతో నిర్మించనున్న రహదారి శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని మాచినేని పేట తండా నుండి సీసీ రహదారి 1 కోటి రూపాయల వ్యయంతో మంజూరైన రోడ్డుకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. మొత్తం రోడ్లురెండు కోట్ల నలబై లక్షలు రూపాయలు విలువ గల రహదారి పనులకు శంకుస్థాపన చేసారు. జూలూరుపాడు మండలంలో మొత్తం 16 సీఎంఆర్ఎఫ్ చెక్కులు 5లక్షల 31వేల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ అందజేసారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎంపీపీ లావుడియా సోనీ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొన్నెకంటి సతీష్, కార్యదర్శి నున్న రంగారావు, నాయకులు లకావత్ గిరిబాబు, మండల నాయకులు, సర్పంచులు



ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,గ్రామ పెద్దలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## – గురువును సన్మానించిన పూర్వవిద్యార్థులు

**ఎర్రుపాలెం, మార్చి 12 (మనం న్యూస్):** ఎర్రుపాలెం మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ రామన్నపాలెంలో నిర్వహించిన 1999–2000 అకాడమిక్ ఇయర్ కు సంబంధించిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఘనంగా సన్మానించారు. లెక్కల మాస్టర్ శ్రీనివాస్ , తెలుగు మాస్టర్ రామారావు, సైన్స్ మాస్టర్ ఆదాం , ఇంగ్లీష్ మాస్టర్ ఇబ్రహీంల ను ఆనాటి విద్యార్థులు శాలవతో ఘనంగా సత్కరించారు. వారిలో వెల్లంకి కంతారావు, రామక్రిష్ణ, పుల్లారావు, ప్రభాకర్, రత్నాకర్ తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# నిబద్ధత గల నాయకుడు రాయల నాగేశ్వరరావు

## – రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామ సహాయం మాధవరెడ్డి

**తిరుమలాయపాలెం, మార్చి 12 (మనం న్యూస్) :** తాను నమ్మిన సిద్ధాంతానికి తుది శ్వాస వరకు కట్టుబడి చేసిన రాయల నాగేశ్వరావు ధన్యుడని నిబద్ధత గల నాయకునిగా ఆయన పేరొందారన రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామ సహాయం మాధవరెడ్డి తెలిపారు తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరావు చిత్రపటానికి గ్రామ సహాయం మాధవి రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో నిర్బంధాలు ఎదురైన పార్టీ నిర్ణయానికి సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తిగా పేరొందారని ఆమె తెలిపారు పిండిప్రోలు గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేసిన రాయల అభివృద్ధి ప్రదాతగా పేరొందారన్నారు రాయల కుటుంబం ఎర్ర జెండాకు అంకితమై పని చేశారని ఆమె అన్నారు అటువంటి వ్యక్తి అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు నివాళులర్పించిన



వారిలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ బత్తుల సోమయ్య చామకూరి శ్రీనివాస్ రావూరి యాకుబ్ రావు నాగండ్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ రాయల నాగేశ్వరావు కుటుంబాన్ని పరామర్శించిన పాలేరు ఎమ్మెల్యే

**తిరుమలాయపాలెం, మార్చి 12 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పిండిపూరు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరావు కుటుంబాన్ని ఆదివారం పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆయన సతీమణి కందాల విజయమ్మ పరామర్శించి రాని నాగేశ్వరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ మండల కార్యదర్శి కమ్మకోమటి నాగేశ్వరరావు రాయల రాజా టిఆర్ఎస్ మండల మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న తదితరులు పాల్గొన్నారు



# మండల బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

**కొత్తగూడెం/ జూలూరుపాడు, మార్చి 12 (మనం ప్రతినిధి) :** గౌరవ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను స్థానిక జూలూరుపాడు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో బిజెపి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం మండల అధ్యక్షులు పొన్నెకంటి సతీష్ మాట్లాడుతూ, ఇలాంటి సంస్కారహీనుడైన బండి సంజయ్ ఒక జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉండడం సిగ్గుచేటు అని, అతని వెంటనే పదవి నుండి తొలగించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు. అతని ఇంట్లో కూడా ఆడవాళ్లు ఉన్నారని ఇలాంటి సంస్కారహీన మాటలు మాట్లాడడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య సోనీ, నాయకులు లేకపోతే గిరిబాబు, బి ఆర్ ఎస్ మండల కార్యదర్శి నున్నా రంగారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బొమ్మెర రామ్మూర్తి

**ఎర్రుపాలెం, మార్చి 12 (మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం నందు ఇనపనూరి రాజా షాలిని కుమారుడు అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధిర నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ బొమ్మెర రామ్మూర్తి . ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఇనపనూరి శివాజీ , బొబ్బిలిపాటి బాబురావు, యువజన విభాగం నాయకులు చింటూ , సొసైటీ వైస్ చైర్మన్ తాటి సురేష్ , రవీంద్రబాబు ,చేకూరి సతీష్ నరేష్ , తదితరులు పాల్గొన్నారు.





# పలు కుటుంబాలను పరామర్శించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ



**తిరుమలాయపాలెం, మార్చి 12 (మనం న్యూస్) :** మండలంలోని దమ్మాయిగూడెం గ్రామంలో సర్పంచి ఆలస్యం నాగేశ్వరరావు పెద్దమ్మ అయినా కమలమ్మ చంద్రు తండాలో మాజీ సర్పంచ్ జర్పుల అమర్ సింగ్ కుటుంబాల్ని సందర్శించి పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న దమ్మాయిగూడెం సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు చంద్రు తండా సర్పంచ్ బోడ మంచా నాయక్ బోడ రంగా తదితరులు పాల్గొన్నారు.

